ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 11.01.2026 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ఔన్నత్యానికి, ఆత్మగౌరవానికి, ఆధ్యాత్మిక శక్తికి.. సోమనాథ్ ఆలయం సజీవ సాక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇకపై లబ్ధిదారులకు ప్రతి వారం నిధులు మంజూరు చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

3. నిరుద్యోగల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తోందని, వెంటనే జాబ్ క్యాలెండర్ పై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు డిమాండ్ చేశారు.

4. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి PSLV-C62 రాకెట్.. రేపు ఉదయం 10 గం.18 నిమిషాలకు రోదసిలోకి దూసుకెళ్తుంది.

మోదీ- సోమనాథ్

భారతదేశ ఔన్నత్యానికి, ఆత్మగౌరవానికి, ఆధ్యాత్మిక శక్తికి.. సోమనాథ్ ఆలయం సజీవ సాక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్ లోని సోమనాథ్ ఆలయం పై దాడి జరిగి వెయ్యేళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శౌర్య యాత్రలో పాల్గొ ని ప్రసంగించారు. ఈ ఆలయ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరులకు ప్రధానమంత్రి నివాళులర్పించారు. 108 గుర్రాలతో సాగిన ఈ శౌర్యయాత్ర అనంతరం ప్రధానమంత్రి మోదీ , సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. గుజరాత్ లోని సోమనాథ్ ఆలయ ప్రాముఖ్యతను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే విస్మరించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. స్వాతంత్రానంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ ఆలయ పునర్నిర్మాణానికి ప్రయత్నాలను చేస్తే , అప్పటి ప్రభుత్వాలు అడ్డుకున్నాయని ఆయన ఆక్షేపించారు.

డెస్క్

ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రతి వారం నిధులు మంజూరు చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లబ్దిదారులు వేగంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ రోజు రామగుండం

పర్యటనలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... 800 మెగా వాట్ల థర్మల్ పవర్ పాయింట్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.

డెస్క్

భట్టి

ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పటికీ  బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో లక్ష్యాలు నెరవేరలేదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తాను పాదయాత్ర చేస్తున్న సందర్భంలో అనేక ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ముఖ్యంగా  పేదలకు ఇళ్లు లేవనే విషయాన్ని గమనించి, రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని  తమ ప్రభుత్వం విస్తృతంగా చేపట్టిందని ఆయన అన్నారు.

డెస్క్

కేటీఆర్

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.తారకరామారావు అన్నారు. జాబ్ క్యాలెండర్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, 10 మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికీ తెలియడం లేదని.. వారిపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం

ప్రసాద్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో హైడ్రా సామాన్య ప్రజలపైనే తన ప్రతాపాన్ని చూపిస్తుందని, మంత్రులు, ఎమ్మెల్యేలు నివాసాలను హైడ్రా ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభుత్వం ఏర్పడుతుందని తారాక రామారావు ధీమా వ్యక్తం చేశారు.

డెస్క్

బండి సంజయ్

మోదీ ప్రభుత్వం ముస్లిం మహిళల కోసం చారిత్రాత్మిక సంస్కరణలను చేపట్టిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. త్రిబుల్ తలాక్ రద్దుతో వారికి రక్షణ కల్పించామని ఆయన అన్నారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలకు కేంద్రమంత్రి స్పందించారు. ఎంఐఎం పార్టీలో ఎంత మంది మహిళలకు టికెట్లు ఇచ్చారో వెల్లడించాలని.. అలాగే పార్టీ పదవుల్లో ఒక్క మహిళకైనా స్థానం కల్పించారా అని ఆయన ప్రశ్నించారు.

డెస్క్

పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఈ రోజు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కూడిన మంత్రుల బృందం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ , డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రారంభంతోపాటు 255.82కోట్ల వ్యయంతో అమృత్ పథకం ద్వారా చేపట్టిన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, దాదాపు 240 కోట్ల రూపాలయ అంచనా వ్యయంతో చేపట్టిన సీసీరోడ్లు , అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..

Bite: శ్రీధర్ బాబు

పెద్దపల్లి పీటీసీ

PSLV-C62

ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి PSLV-C62 రాకెట్ ప్రయోగానికి కౌంట్డౌన్ ప్రారంభమైంది. రేపు ఉదయం 10 గం. 18 నిమిషాలకు రాకెట్ నింగి లోకి దూసుకెళ్తుంది. ఇది pSLV కి 64వ ప్రయోగం కాగా PSLV -DL వేరియంట్ లో 5వ మిషన్. దేశ రక్షణ రంగానికి అవసరమైన

సేవలు అందించేందుకు 1,485 కేజీల బరువున్న, అన్వేష అనే అధునాతన భూ పరిశీలన ఉపగ్రహంతో పాటు , మరో 15 చిన్న ఉపగ్రహాలను రోదసిలోకి పంపనున్నారు.

డెస్క్

ఒడ్డె ఓబన్న

దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన నిరూపమాణ సమరయోధుడు ఒడ్డె ఓబన్న అని పలువురు నేతలు ఆయనకు నివాళులర్పించారు. ఈరోజు ఒడ్డె ఓబన్న 219 జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఒడ్డె ఓబన్న జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

డెస్క్, PTC – కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి

జనసేన – బీజేపీ పొత్తు

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేనతో బిజెపికి పొత్తు అవసరం లేదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు తెలిపారు. రాష్ట్రంలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతు న్నామని, ఆంధ్రప్రదేశ్ లో పరిణామాల ఆధారంగానే అక్కడ కూటమి ఏర్పటైందని ఆయన అన్నారు. తెలంగాణలో

తమ పార్టీ బలంగా ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తో పొత్తు విషయంలో జాతీయస్థాయిలో నిర్ణయం తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. కాగా రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలలో తాము పోటీ చేస్తామని జనసేన పార్టీ నిన్న ప్రకటించింది.

డెస్క్

ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కాట్రేవుల కార్యక్రమాన్ని రైతులు ఘనంగా నిర్వహించారు. ఏటా రైతులు సంక్రాంతి పండుగకు ముందు కాటి రేవుల కార్యక్రమాన్ని నిర్వహించడం సంప్రదాయంగా వస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ , వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ మాట్లాడుతూ..

బైట్: ఆది శ్రీనివాస్

పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

యూపీఎస్సీ

యుపిఎస్సి పరీక్షల్లో పారదర్శకతను పెంపొందించడానికి ఇకపై ఫేస్ అతెంటిఫికేషన్ ను అభ్యర్థులందరికీ తప్పనిసరి చేశారు. కృత్రిమ మేధతో

పనిచేసే ఈ విధానాన్ని ఇప్పటికే ఎన్ డి ఏ , సిడిఎస్ పరీక్షల్లో పైలెట్ ప్రాజెక్టుగా విజయవంతంగా పరీక్షించారు. దీనివల్ల అభ్యర్థుల వెరిఫికేషన్ కేవలం 10 సెకన్లలోనే పూర్తవుతుందని ,సమయం ఆదావుతుందని యూపీఎస్సీ చైర్మన్ అజయ్ కుమార్ తెలిపారు.

డెస్క్

ట్రాఫిక్ జామ్

సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వెళ్లే వారితో హైదరాబాద్- విజయవాడ 65వ జాతీయ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. హైదరాబాద్ నుంచి విజయవాడ, ఖమ్మం, నల్గొండ వెళ్లే మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. సాధారణ రోజుల్లోఒక గంటల్లో వెళ్లే దూరానికి , ప్రస్తుతం మూడు గంటల సమయం పడుతోందని వాహనదారులు చెబుతున్నారు . నిన్న ఒక్కరోజే లక్షకుపైగా వాహనాలు ఈ జాతీయ రహదారి గుండా వెళ్లినట్లు అధికారులు పేర్కొన్నారు.

పీటీసీ, నల్గొండ

భక్తుల రద్దీ

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది వరుసగా సెలవులు రావడంతో ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు

తరలివస్తున్నారు.  స్వామి వారి సర్వ దర్శనానికి మూడు గంటల సమయం   , ప్రత్యేక ప్రవేశ దర్శనానికి రెండు గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.  అలాగే, ములుగు జిల్లాలోని     మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి  కూడా   రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు    అధికంగా విచ్చేస్తున్నారు. దీని  వల్ల గద్దెల సమక్షంలో  భక్త జన సందోహం ఏర్పడింది. దీంతో      సన్నిధి బయట నుంచే భక్తులను దర్శనాలకు అధికారులు అనుమతిస్తున్నారు.

డెస్క్

అమరావతి

ఆంధ్రప్రదేశ్ లోని  అమరావతిలో ఎన్టీఆర్ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.  35 టన్నుల కాంస్యాన్ని వినియోగించే ఈ విగ్రహ ఏర్పాటుకు, 1750 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

డెస్క్